ప్రజలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి

మొదటిపేజీ తరువాయి...

గ్యారెంటీలపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే రాష్ట్ర బడ్జెట్ సరిపోదని, వాటిని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే మొదటికే మోసం వస్తుందని నిప్పులు చెరిగారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు ప్రకటించినప్పుడు ఆ రాష్ట్ర బడ్జెట్ గుర్తు రాలేదా? అని ఆరు గ్యారెంటీలతో వల వేసినప్పుడు తెలంగాణ బడ్జెట్ గురించి తెలియదా? అని నిలదీశారు. అనాలోచితంగా ఇచ్చే కాంగ్రెస్ గ్యారెంటీలతో భవిష్యత్తు తరాలకు నష్టం జరుగుతుందని ఇప్పటికైనా మల్లికార్జున ఖర్గే గుర్తించినందుకు సంతోషమని పేర్కొన్నారు.

రాష్ట్రంలో త్వరలో పాదయాత్ర

కాంగ్రెస్ వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని, అన్ని రంగాల్లో తెలంగాణ వెనక్కి వెళ్లిందని, పాలన మొత్తం ఫ్రం ఢిల్లీ, టు ఢిల్లీ, ఫర్ ఢిల్లీ అన్నట్టుగా తయారైందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తానని వెల్లడించారు. దీపావళి సందర్భంగా నెటిజన్లతో ఎక్స్ వేదికగా గురువారం ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. 'ఆస్క్ కేటీఆర్' పేరుతో గంటన్నరపాటు సాగిన ఇష్టాగోష్ఠిలో ఆయన తన అభిప్రాయాలు పంచుకున్నారు. 'ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు పార్టీలను బలోపేతం చేసేందుకు దేశంలోని అనేక పార్టీల నేతలు పాదయాత్రలు చేస్తున్నారు. మీరెప్పుడు చేస్తారు?' అని ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు స్పందనగా 'కచ్చితంగా పాదయాత్ర ఉంటుంది' అని కేటీఆర్ స్పష్టంచేశారు. రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన శాపంగా మారిందని దుయ్యబట్టారు. 'ఆదాయ వనరుల నుంచి మొదలుకొని రాష్ట్రంలో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లినయ్. నిరుద్యోగిత పెరిగింది.. రాష్ట్రం నుంచి అనేక కంపెనీలు వెళ్లిపోతున్నయి. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నయో తెల్వది. కాంగ్రెస్ పాలన వల్ల జరిగిన, జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం ఇప్పుడప్పుడే సాధ్యం కాదు' అని పేర్కొన్నారు. పది నెలల కాలంలో కాంగ్రెస్ సర్కార్ చేసిన ఒక్క మంచిపని కూడా గుర్తుకు రావడం లేదని ఎద్దేవాచేశారు. అబద్ధపు

దళారులతో సర్కార్ కుమ్మక్కు

దళారులతో కాంగ్రెస్ కుమ్మక్కయి రైతులను నిండా ముంచిందని కేటీఆర్ విమర్శించారు. వానకాలం వరికోతలు సాగుతున్నా రైతుబంధు వేయలేదని మండిపడ్డారు. 'కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక ఐకేపీ కేంద్రాల్లోనూ కొనుగోళ్లను ప్రభుత్వం నిలిపివేసింది. రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెట్టుకుంటుంటే ముఖ్యమంత్రి చిట్టి నాయుడు మాత్రం రోత పుట్టించే కూతలతో డైవర్షన్ పాలిటిక్స్‌లో తలమునకలైండు' అని ఎద్దేవాచేశారు. అకాల వర్షాలకు అనేకచోట్ల కల్లాలు, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దవుతున్నా కాంగ్రెస్ సర్కార్ మొద్దునిద్రపోతున్నదని మండిపడ్డారు. వానకాలం సీజన్‌లో 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్టోబర్‌లో 8.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని, కేవలం 913 మంది రైతుల నుంచి 7,629 టన్నులే కొనుగోలు చేసిందని వివరించారు.

> ఖర్గేగారూ..గాలిమాటల గ్యారెంటీలిస్తే.. మొదటికే మోసం వస్తుందని ఇప్పుడు అర్థమైందా? కర్నాటకలో ఐదు గ్యారెంటీలు ప్రకటించినప్పుడు ఆ రాష్ట్ర బడ్జెట్ గుర్తు రాలేదా? బడ్జెట్ చూసుకోకుండా హామీలిస్తే.. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం తప్పదని ఇప్పుడు బోధపడిందా? ఆరు గ్యారెంటీలతో వల వేసినప్పుడు తెలంగాణ బడ్జెట్ గురించి తెలియదా? తెలంగాణలో కాంగ్రెస్ ఈ తప్ప చేస్తున్నప్పుడు.. ఆ విషయాలు ఎందుకు గుర్తురాలేదు? - కేటీఆర్

హామీలతో ఎన్నికైన కాంగ్రెస్ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేమని దుయ్యబట్టారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులకు దిగుతున్నారని విమర్శించారు. అలాంటి వేధింపులకు తాము భయపడేది లేదని తేల్చిచెప్పారు. దొడ్డువడ్లకూ బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ బోగస్‌గా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లేసి మద్దతు ధరలేక, రైతుబంధు రాక నష్ట పోతున్న రైతుల తరపున పోరాడుతామని స్పష్టంచేశారు. నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్‌కు అధికారం పోవడం ఖాయమని, ఈ ప్రభుత్వం చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు పోవడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాలుగా మారుతుందని పేర్కొన్నారు.

కుటుంబాలకు వేధింపులు

తాము అధికారంలో ఉన్న పదేండ్లలో ఏనాడూ కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి లాగలేదని కేటీఆర్ గుర్తుచేశారు. దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో తన కుటుంబసభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు ఈ రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురయ్యానని ఆవేదన వ్యక్తంచేశారు.

మూసీ పేరిట అతిపెద్ద స్కాం

చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నా అసలైన ఎజెండా అవినీతి మాత్రమేనని కేటీఆర్ పునరుద్ఘాటించారు. మూసీ బ్యూటిఫికేషన్‌కు తాము వ్యతిరేకం కాదని, లూటిఫికేషన్‌కు మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన అనేది దేశంలోనే అతిపెద్ద స్కాం అని తెలిపారు. కేవలం కొందరిని మాత్రమే

> నీచమైన రాజకీయాల కోసం నా కుటుంబాన్ని లాగుతున్న ముఖ్యమంత్రిపై, ఆయన వందిమాగధులపై ప్రజల మద్దతుతో పోరాటం చేస్తా.. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నీచమైన రాజకీయ సంస్కృతి అత్యంత హీనమైన దశలో ఉన్నది. అదెంతో కాలం సాగదు. - కేటీఆర్

లక్ష్యంగా చేసుకొని హైడ్రా పనిచేస్తున్నదని, ఇప్పటి వరకు ఒక్క పెద్ద బిల్డర్‌ను కూడా హైడ్రా ముట్టుకోలేదని, పేద, మధ్యతరగతి ప్రజలను మాత్రం నిర్దయగా దోచుకున్నదని ఆందోళన వ్యక్తంచేశారు.

అద్భుతంగా వారియర్ల పనితీరు

ఎన్నికల్లో ఓటమి తర్వాత సామాజిక మాధ్యమాల్లో పార్టీ మద్దతుదారులు ప్రపంచవ్యాప్తంగా క్రియాశీలకంగా, చురుకైన పాత్ర పోషిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీ తరపున ఏం ఆశించకుండానే సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పనిచేస్తున్నారని అభినందించారు. త్వరలోనే విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణకు వ్యతిరేకంగా, కాంగ్రెస్‌కు మద్దతుగా వ్యవహరిస్తున్న ప్రధాన స్రవంతి మీడియాకు ప్రత్యామ్నాయం సోషల్ మీడియా మాత్రమేనని స్పష్టంచేశారు.

కేసీఆర్ దిశానిర్దేశంలోనే మేము

తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం.. తెలంగాణ పదం ఉన్నన్ని రోజులు కేసీఆర్ పేరు నిలిచే ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని, పార్టీని, తమ నాయకులందరికీ ఎప్పటికప్పుడు ఆయా అంశాలపై మార్గదర్శనం చేస్తున్నారని తెలిపారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేతగా కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి సరిపడా సమయం ఇచ్చారని చెప్పారు. కొత్త సంవత్సరం తర్వాత కేసీఆర్ కార్యాచరణ ఉంటుందని వెల్లడించారు.

అంత ఊడిగం అవసరమా?

తమ విధులు మరిచి చట్ట విరుద్ధంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై పోలీసులు రెచ్చిపోతున్నారని, ఇక వేటినీ తాము విస్మరించబోమని కేటీఆర్ తేల్చిచెప్పారు. 'కాంగ్రెస్ పార్టీకి పోలీసులు ఊడిగం చేస్తున్నట్టు వ్యవహరిస్తున్నరని అన్నివర్గాలు భావిస్తున్నాయి. అంత అవసరమా? రాజకీయ వేధింపుల విషయంలో ప్రభుత్వాధినేతలను ప్రసన్నం చేసుకునే పనుల్లో కొందరు పోలీసు అధికారులు బిజీగా ఉన్నరు. అందుకే తెలంగాణలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించి పోయినయి' అని మండిపడ్డారు. తమ హయాంలో శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించామని గుర్తుచేశారు. హైదరాబాద్ నగరంలో నెలపాటు ఎలాంటి కారణం లేకుండా 163 సెక్షన్ విధించడం ఆందోళనకు గురిచేస్తున్నదన్నారు.

> పదేండ్లుగా ప్రగతి పథంలో పరుగులు పెట్టిన తెలంగాణను అడ్డగోలు హామీలతో మభ్యపెట్టినందుకు తప్ప బుద్ధ కోవాలి. అనాలోచితంగా ఇచ్చిన కాంగ్రెస్ గ్యారెంటీలతో భవిష్యత్తు తరాలకు కూడా నష్టం జరుగుతుందని ఇప్పటికైనా గుర్తించినందుకు సంతోషం. కానీ.. కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మిన పాపానికి.. పడాదిగా తెలంగాణకు జరిగిన నష్టం పూడ్చలేనిది! గ్యారెంటీల మాటున కాంగ్రెస్ చేసిన మోసం క్షమించలేనిది! - కేటీఆర్

ఏదైనా జరగొచ్చు..

కాంగ్రెస్‌పై అప్పుడే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదని, రాజ్యాంగబద్ధంగా కాంగ్రెస్‌ను మార్చే అవకాశం ఉన్నదా? అని ఒకరు అడిగిన ప్రశ్నకు కేటీఆర్ సమాధానం చెప్తూ మరో నాలుగేండ్లు వేచి ఉండాల్సిందేనని చెప్పారు. ఐదేండ్ల కోసం కాంగ్రెస్‌కు అవకాశమిచ్చిన నేపథ్యంలో ప్రజాభిప్రాయాన్ని, తీర్పును గౌరవిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుత సీఎం పూర్తికాలం పదవిలో ఉంటారా లేదా? ఓటుకు నోటు కేసుతో బీజేపీలోకి వెళ్తాడా? అని ఒకరు అడిగిన ప్రశ్నకు రాజకీయాల్లో ఏదైనా జరుగుతుందని బదులిచ్చారు. కాంగ్రెస్ చరిత్ర చూస్తే ఎప్పుడు ఎలాంటి పరిణామాలైనా జరగవచ్చని తెలిపారు.

నోట్ దిస్‌పాయింట్..

గంటన్నరపాటు ఏకధాటిగా సాగిన 'ఆస్క్ కేటీఆర్' కార్యక్రమంలో అనేక అంశాలపై కేటీఆర్ స్పష్టమైన వైఖరి వెల్లడించారు. వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి..

- రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కలిసి పని చేస్తున్నాయని, ఆ రెండు పార్టీల నాయకులు అనేక అంశాల్లో చెట్టాపట్టాలేసుకొని కుమ్మక్కయ్యారని, ఇది ప్రజలందరికీ తెలిసిపోయిందని కేటీఆర్ చెప్పారు.
- ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి పక్కకు తప్పుకుంటున్న కాంగ్రెస్ లాంటి పార్టీలపై చర్యలు తీసుకునేందుకు, ప్రజలను పదే పదే చేస్తున్న మోసాన్ని అరికట్టేందుకు ఎన్నికల సంస్కరణలు అవసరమని చెప్పారు.
- మహారాష్ట్ర ఎన్నికల్లో జాతీయ పార్టీలను ప్రజలు నమ్మొద్దని, స్థానిక పార్టీలకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తమిళనాడు విజయ్ దళపతి ప్రారంభించిన రాజకీయ పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు.
- టీడీపీ, వైఎస్సార్‌సీపీ అగ్ర నాయకులందరితో రాజకీయపరమైన అంశాల పట్ల విభేదాలే గాని, వ్యక్తిగతంగా అందరితో మంచి అనుబంధం ఉన్నదని స్పష్టంచేశారు.
- ప్రజలే సాధారణ వ్యక్తులను నాయకులుగా తయారు చేస్తారని, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు.
- ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండే అవకాశం వల్ల తమకు నిబద్ధత కలిగిన, బలమైన కొత్త నాయకత్వాన్ని తయారు చేసుకునే అవకాశం వచ్చిందని, పీపుల్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని గత ఎన్నికల్లో ఓటమి తమకు నేర్పిందని, కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలు ప్రజల్లో అవాస్తవికమైన ఆశలను రేకెత్తించాయని తెలిపారు. వరుసగా రెండుసార్లు గెలవడంతో యాంటీ ఇన్‌కంబెన్సీ కూడా తమ ఓటమికి కొంత కారణమని చెప్పారు.
- పార్టీ మారిన ఎమ్మెల్యేలున్న 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని చెప్పారు.
- ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశం బీజేపీ చేస్తున్న మరో జుమ్లా అని, ఆ చట్టం ఎలాంటిదో వేచి చూడాలని, అదే సమయంలో వ్యక్తిగతంగా అది అసాధ్యమని తెలిపారు.
- గ్రూప్-1 అభ్యర్థులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, యువతకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ఒత్తిడి తెస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

లోకం పోకడ



ABCD ల్లో KCR
ఎందుకు చేర్చావ్ రా? తుడిచెయ్

కులగణన కోసం బడులకు తాళం

మధ్యాహ్నం తర్వాత ప్రాథమిక బడులు క్లోజ్
మూడు వారాలపాటు పాఠాలు బంద్
ఒకేపూట నడవనున్న 18వేల స్కూళ్లు
10 లక్షల మంది విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకం
ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న సంఘాలు

హైదరాబాద్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక బడులను సగంపూటే నడపనున్నది. అది ఒక్క రోజు.. రెండు రోజులు కాదు ఏకంగా మూడు వారాలు. ఇప్పటికే సర్కారు స్కూళ్లపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం సన్నగిల్లుతుండగా, స్కూళ్లను పూర్తిగా అంపశయ్యపైకి చేర్చనున్నది. ఇదంతా ఏదో అత్యవసర పనుల కోసమో..? రాష్ట్రం దశ, దిశను మార్చేందుకో అనుకుంటే పొరపాటు పడ్డట్టే. రాజకీయపరంగా తమకు లబ్ధి చేకూర్చే కులగణన సర్వే కోసం. ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో మూడు వారాలపాటు సమగ్ర ఆర్థిక సర్వేను నిర్వహించనున్నారు. దీంతో రాష్ట్రంలోని 1-5 తరగతుల్లోని 10లక్షల మంది చదువులు ఆగంకానున్నాయి. సర్వే కోసం సెండరీ గ్రేడ్ టీచర్లు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంల సేవలను వినియోగించుకోనున్న నేపథ్యంలో రాష్ట్రంలోని 18,241 ప్రాథమిక పాఠశాలలను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకే నడపాలని సర్కారు ఆదేశించింది. అయితే ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లోని సెకండరీ గ్రేడ్ టీచర్లకు(ఎస్జీటీ) మాత్రం సర్వే నుంచి మినహాయింపు ఇచ్చింది. సెలవురోజుల్లో సిబ్బంది మొత్తం రోజంతా సర్వే చేపట్టాలని సూచించింది. విద్యాశాఖ తీరును పలు ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా తప్పుబట్టాయి. తక్షణమే ఆయా ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి.

మరి చదివేదెప్పుడు?

విద్యాసంవత్సరం జూన్‌లో ప్రారంభమైనా జూలై వరకు అడ్మిషన్లు, పుస్తకాలు, యూనిఫారాల పంపిణీతోనే గడిచిపోయింది. టీచర్ల బదిలీలు, పదోన్నతులతోనూ బోధనకు ఆటంకమేర్పడింది. ఆ తర్వాత టీచర్ల సర్దుబాటు చేపట్టారు. ఇక కొత్త టీచర్లకు పోస్టింగ్స్ ఇచ్చి గతంలో బదిలీ అయిన వారిని రిలీవ్ చేశారు. ఇక దసరా, దీపావళి సెలవులు, పరీక్షలతో అక్టోబర్ గడిచిపోయింది. నవంబర్‌లో చదువులు గాడినపడతాయనుకోగా కుల గణన సర్వే వచ్చిపడింది.

సగం మంది టీచర్లే..

సర్వే కోసం ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు, టీచర్లను ప్రభుత్వం వినియోగించనున్నది. సంఖ్యపరంగా చూస్తే 36,559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, 3,414 ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలు, 6,256 మంది మండల రీసోర్స్ సెంటర్ల సిబ్బంది, మరో 2వేల మంది పాఠశాలల్లో పనిచేస్తున్న టైపిస్టులు, రికార్డు అసిస్టెంట్లు, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు ఉన్నారు. మొత్తం 80 వేల మందిలో సగం మంది సర్కారు టీచర్లే ఉన్నారు. అయితే ఈ ఉత్తర్వుల వెనుక ఏదో మతలబు దాగి ఉందని ఉపాధ్యాయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది.

కులగణన సర్వే అసాధ్యం: టీఎస్ యూటీఎఫ్

ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉదయం బడిలో విధుల్లో పాల్గొని, మధ్యాహ్నం కులగణన సర్వే చేయడం అసాధ్యమని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ తేల్చిచెప్పింది. ఉపాధ్యాయ సంఘాలతో డిప్యూటీ సీఎం నిర్వహించిన సమావేశంలో తాము చెప్పిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా విద్యాశాఖ ఉత్తర్వులు విడుదల చేయడంపై ఒక ప్రకటనలో అభ్యంతరం వ్యక్తం చేసింది. వ్యవసాయ పనులు సాగుతున్న ప్రస్తుత తరుణంలో పిల్లలను మధ్యాహ్నమే వదిలిపెడితే తల్లిదండ్రులు అంగీకరించబోరని సంఘం నేతలు పేర్కొన్నారు.

సగంపూట మూసివేయడాన్ని ఖండిస్తున్నాం: టీపీటీఎఫ్

కుల గణన సర్వే విధులు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకే కేటాయించడాన్ని తాము ఖండిస్తున్నట్టు టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల టీచర్లకు సైతం సర్వే విధులు కేటాయించాలని కోరారు. కానీ స్కూళ్లను సగంపూట మూసివేయడం సరికాదని వాపోయారు. తప్పుడు నిర్ణయాలతో నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.

విద్యార్థులకు అన్యాయం చేయడమే: టీఎస్టీయూ

కుల గణన పేరుతో ప్రాథమిక పాఠశాల టీచర్లను విద్యాబోధనకు దూరం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్ (టీ ఎస్టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ఇది ప్రాథమిక తరగతుల్లోని విద్యార్థులకు అన్యాయం చేయడం, విపక్ష చూపుడమే అవుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.

స్కూళ్లను పూర్తిస్థాయిలో నడపాలి: సీపీఎస్ఈయూ

స్కూళ్లను మూసివేయకుండా పూర్తిస్థాయిలో నడపాలని సీపీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇద్దరు టీచర్లుంటే విడతలవారీగా గణన బాధ్యతలప్పగించాలని సూచించారు. దీంతో స్కూళ్లు సజావుగా నడిపే వీలుంటుందని పేర్కొన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాల టీచర్లకు సర్వే విధులు కేటాయించొద్దని కోరారు.

హైకోర్టు చెప్పినా డోన్ట్‌కేర్?

- యథావిధిగా బీసీ కమిషన్ పర్యటన
- డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటుకు ఇప్పటికే హైకోర్టు ఆదేశాలు
- అయినా పట్టించుకోని రాష్ట్రసర్కారు
- రిజర్వేషన్లు గల్లంతయ్యే ప్రమాదం: బీసీ సంఘాలు

హైదరాబాద్, నవంబర్1 (నమస్తే తెలంగాణ): హైకోర్టు ఉత్తర్వులను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని బీసీ, ప్రజాసంఘాలు నిప్పులు చెరుగుతున్నాయి. హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన అనంతరం కూడా రిజర్వేషన్ల బీసీ కమిషన్ బహిరంగ విచారణ కొనసాగించడంపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నాయి.

ఆది నుంచీ ప్రభుత్వం ఒంటెత్తు పోకడ

స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు కల్పించే రిజర్వేషన్ల శాతం నిర్ణయానికి రాజ్యాంగంలోని 340 అధికరణ మేరకు స్వయంప్రతిపత్తి కలిగిన డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఆ కమిషనే గ్రామస్థాయి వరకు ఆయా వర్గాల రాజకీయ వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసి, కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించాల్సి ఉంటుంది. ఇది సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు. ఈ తీర్పు ప్రకారమే దేశంలోని అన్ని రాష్ట్రాలు వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించాలని చాలా స్పష్టంగా నొక్కిచెప్పింది. ఆ తీర్పులను ఉల్లంఘించిన పలు రాష్ట్రాలపై సుప్రీంకోర్టు మొట్టికాయలు వేయడంతో పాటు, ఆయా రాష్ట్రాల నిర్ణయాలను కొట్టివేసింది. అందుకు గుజరాత్, ఇటీవల మహారాష్ట్ర కూడా ఒక ఉదాహరణగా నిలుస్తున్నది. ఇదే విషయాన్ని మొదటి నుంచీ బీసీ సంఘాలు, ప్రతిపక్షపార్టీలు నొక్కిచెబుతున్నా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒంటెత్తు పోకడతో ముందుకు సాగుతున్నది. రాజ్యాంగం, సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధంగా బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ ప్రక్రియను చేపట్టింది. ప్రస్తుతమున్న బీసీ కమిషనే డెడికేటెడ్ కమిషన్‌గా వ్యవహరిస్తుందంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే బహిరంగ విచారణ చేపట్టింది. ప్రభుత్వం పెడచెవిన పెడుతుండటంతో ఇటీవల బీసీ సంఘం నేతలు కోర్టును ఆశ్రయించారు.

అయినా బీసీ కమిషన్ విచారణ..

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఖరారు విషయంలో అభ్యర్థనలు, సూచనలు, అభ్యంతరాల స్వీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఈ నెల 28 నుంచి జిల్లాల్లో పర్యటిస్తున్నది. ఇప్పటికే ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి లో పర్యటించగా, శుక్రవారం కరీంనగర్‌లో బహిరంగ విచారణను పూర్తిచేసింది. హైకోర్టు తీర్పు ప్రకారం బీసీ కమిషన్ సేకరించే అభిప్రాయ సేకరణ ఎందుకు పనికిరాకుండా పోతుందని, అయినా ఎందుకు కొనసాగిస్తున్నారో చెప్పాలని బీసీ నేతలు, మేధావులు ప్రశ్నిస్తున్నారు. అదీగాక నేడు (శనివారం) వరంగల్, 4న నల్లగొండ, 5న ఖమ్మం, 7న రంగారెడ్డి, 8న మహబూబ్‌నగర్, 11న హైదరాబాద్‌లో బహిరంగ విచారణ చేపట్టేందుకు బీసీ కమిషన్ సన్నద్ధమవుతుండటంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

కోర్టు ఆదేశాలు అందలేదు!

- రాజకీయాలకు అతీతంగా బీసీ కమిషన్
- కులగణనలో తప్పు చేస్తే క్రిమినల్ చర్యలు
- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్
- కరీంనగర్‌లో బీసీ సంఘాలతో విచారణ
- కాంగ్రెస్, బీజేపీ ప్రజాప్రతినిధుల గైర్హాజరు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతల హాజరు
- ఇది కాంగ్రెస్ విచారణ కమిటీ: బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ధ్వజం

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో వాదనకు దిగిన కమిషన్ చైర్మన్ సభ్యులు

కరీంనగర్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై విచారణకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న కోర్టు ఆదేశాలు తమకు అందలేదని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ చెప్పారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం ఉమ్మడి జిల్లా పరిధిలోని బీసీ సంఘాలతో బహిరంగ విచారణ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 వేల మంది ఎన్యూమరేటర్లతో కులగణన చేపట్టనున్నట్టు చెప్పారు. క్షేత్రస్థాయిలో ఎన్యూమరేటర్లు తప్పుడు సమాచారం నమోదు చేసినా, ఎన్యూమరేటర్లకు తప్పుడు సమాచారం ఇచ్చినా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని స్పష్టంచేశారు. రాజకీయాలకు అతీతంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి పార్టీలు సహకరించాలని కోరారు. సమావేశంలో కమిషన్ సభ్యులు రంగు బాలలక్ష్మి, జయప్రకాశ్, సురేందర్, కలెక్టర్లు పమేలా సత్పతి, సత్యప్రసాద్, ఆర్డీవో మహేశ్‌కుమార్ పాల్గొన్నారు. సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరుకాకపోవడం గమనార్హం.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అవమానించే యత్నం

కరీంనగర్ కలెక్టరేట్‌లో బహిరంగ విచారణకు హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బీసీ కమిషన్ ఉద్దేశపూర్వకంగా అవమానించే ప్రయత్నం చేసింది. జిల్లాలోని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్, కరీంనగర్ మేయర్ వై సునీల్‌రావుతోపాటు వివిధ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ముందుగా కౌశిక్‌రెడ్డి మాట్లాడారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇంతలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు బీసీ నాయకులు అగ్రకులానికి చెందిన వారు తమ రిజర్వేషన్ల గురించి మాట్లాడనవసరం లేదని, 'బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గోబ్యాక్' అంటూ నినాదాలు చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల మాట్లాడే ప్రయత్నం చేయగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అడ్డు